దుగ్గొండి: మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్



ఖానాపురం: క్షీరాభిషేకం చేస్తున్న ప్రజా ప్రతినిధులు,నాయకులు



వర్ధన్నపేట: మాట్లాడుతున్న అల్లమనేని మోహన్‌రావు



రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల కోసం అనేక పథకాలు తీసుకువచ్చిన రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా మండల కేంద్రాల్లో సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యేల చిత్రపటాలకు గురువారం బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. లక్ష రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టి రైతుల పై తనకున్న అభిమానాన్ని కేసీఆర్ చాటుకున్నాడని పలువురు నాయకులు తెలిపారు.

\- సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట: ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చెన్నారావుపేట: అక్కల్‌చెడలో..



సంగెంలో..



నెక్కొండ: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



నర్సంపేట రూరల్: రామవరంలో..



గీసుకొండ: కొనాయమాకుల వద్ద..



పర్వతగిరిలో..



నర్సంపేట: బాణసంచా కాల్చుతున్న నాయకులు



నల్లబెల్లిలో..



రాయపర్తిలో..



చెన్నారావుపేట: సొసైటీ వద్ద క్షీరాభిషేకం..

క్లుప్తంగా

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ఖానాపురం : చదువు మధ్యలో మానేసిన విద్యార్థులు ఓపెన్ విద్యను వినియోగించుకోవాలని హెచ్ఎం సంకినేని మంజుల సూచించారు. ఈ మేరకు మండలంలోని అశోక్‌నగర్‌లో ఓపెన్ స్కూల్ విద్యకు సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 2023–24 విద్యాసంవత్సరానికి ఓపెన్ పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి ఆగస్టు 10వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు.

రైతులను ఆదుకోవాలి

పర్వతగిరి : మండలంలోని బూర్గుమళ్ల ఊర చెరువు శివారులోని ఆయకట్టు భూముల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఇసుక మేటలు వేశాయి. దీంతో సుమారు 20ఎకరాల్లో వరి పంట నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

చెక్కుల పంపిణీ



ఖానాపురం : అకాల వర్షాలతో ఇళ్లు కూలిపోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అండగా నిలిచారని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లో గత సెప్టెంబర్‌లో అకాల వర్షాలతో ఇళ్లు కూలిపోయిన బాధితులు 37 మందికి గురువారం పరిహారం చెక్కులను పంపిణీ చేశారు. డీటీ స్వజన్‌కుమార్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ కవిత, రాజు, పూర్ణచందర్ పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు దుస్తులు..



నల్లబెల్లి : మండలంలోని లెంకాలపల్లి గ్రామ పంచాయతీ కార్మికులకు ఈజేఎంఆర్ ఫౌండేషన్ అధినేత ఎర్రబెల్లి మదన్‌మోహన్ సహకారంతో రాష్ట్రీయ ప్రజాపక్షం అధ్యక్షుడు కొనుకటి రమేష్ రెడ్డి గురువారం నూతన దుస్తులను పంపిణీ చేశారు. నూటెంకి మొగిలి, మహేందర్, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



వర్ధన్నపేట : రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, మాజీ సీపీ కేఆర్ నాగరాజు ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కేఆర్ నాగరాజు చెప్పారు. తన చేరికకు సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు.

నారుపై గడ్డిమందు పిచికారీ

చెన్నారావుపేట : మండలంలోని జల్లీకి చెందిన జక్క అశోక్‌కు చెందిన వరినారు మడిపై గుర్తుతెలియని వ్యక్తులు గడ్డిమందు పిచికారీ చేయడంతో చనిపోయినట్లు బాధితుడు గురువారం తెలిపారు. కాగా తగు విచారణ జరిపించి న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు అశోక్ తెలిపాడు. ఎస్సై తోట మహేందర్‌ను వివరణ కోరగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వృద్ధుడిపై కోతుల దాడి

వర్ధన్నపేట : ఆరుబయట కూర్చున్న ఓ వృద్ధుడిపై కోతులు దాడి చేయడంతో గాయాలైన సంఘటన గురువారం వర్ధన్నపేట పట్టణంలో చోటుచేసుకుంది. వర్ధన్నపేట యాదవ కాలనీకి చెందిన తొర్రి ఎల్లయ్య తన ఇంటి ఎదుట అరుగుపై కూర్చున్నాడు. ఒక్కసారిగా కోతులు మూకుమ్మడిగా దాడి చేయడంతో తీవ్ర గాయాలు కాగా వెంటనే వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పగా చికిత్స పొందుతున్నాడు.

వాహనాల తనిఖీ



రాయపర్తి : వాహనదారులు తప్పనిసరిగా అనుమతి పత్రాలను కలిగి ఉండాలని ఎస్సై దేశిని విజయ్‌కుమార్ సూచించారు. మద్యం తాగి వాహనాలు నడుపొద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేసి, అనుమతి పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సదానందం, పోలీసులు శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్

నర్సంపేట : మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నాయకుల అసత్య ప్రచారం తగదని యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచాల సతీష్, యువమోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బీజేవైఎం సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమావేశంలో గూడూరు సందీప్, కక్కెర్ల అనిల్, సాయి, ఠాకూర్ విజయ్‌సింగ్, సామల ప్రవీణ్‌కుమార్, కోమాండ్ల సప్తగిరి, దామెర ఆకాష్, గణేష్ పాల్గొన్నారు.

ఆరోపణలు మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ్ గౌడ్

నల్లబెల్లి : నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. సమ్మె విరమించి విధుల్లో చేరాలని సూచించారు. కార్యక్రమంలో మురళీధర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలు బిడ్డకు రక్షణ కవచం



నర్సంపేట:మాట్లాడుతున్న హెల్త్ ఎడ్యుకేటర్ మార్త



ఖానాపురం: ధర్మరావుపేటలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న ఏసీడీపీఓ హేమలత

నర్సంపేట : అప్పుడే పుట్టిన చిన్నారులకు తల్లి ముర్రుపాలు పట్టించాలని హెల్త్ ఎడ్యుకేటర్ పి.మార్త, ఏఎస్ఎం కవిత సూచించారు. ఈ మేరకు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నర్సంపేట–4 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై గురువారం స్థానిక కౌన్సిలర్, ఏఎల్ఎంఎస్‌సీ కమిటీ చైర్మన్ రుద్ర మల్లీశ్వరి అధ్యక్షతన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డకు ముర్రు పాల పట్టడం వల్ల వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ముర్రుపాలు బిడ్డను రక్షణ కవచంగా కాపాడుతాయని తెలిపారు. అనంతరం జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు రుద్ర మల్లీశ్వరి ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. అంగన్‌వాడీ టీచర్ నల్ల భారతి, నాయిని సునీత, వాసం కరుణ, ఉమా, సతీష్, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యం

ఖానాపురం : తల్లిపాలతోనే చిన్నారులకు మంచి ఆరోగ్యం లభిస్తుందని ఏసీడీపీఓ హేమలత అన్నారు. ఈ మేరకు మండలంలోని ధర్మరావుపేట, కొత్తూరుతో పాటు పలు గ్రామాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలే పుట్టిన పిల్లలకు శ్రేయస్కరమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూస రమ, వెన్ను శృతి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రాయపర్తి : ప్రభుత్వం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యవతి కోరారు. గురువారం మండలకేంద్రంలోని అంగన్‌వాడీకేంద్రంతోపాటు కుట్టు శిక్షణ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని సూచించారు. సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, అంగన్‌వాడీ టీచర్లు ఐత విజయరాణి, ఆశ వర్కర్లు రాజేశ్వరి, సరస్వతి, కుట్టుశిక్షణ ట్రెయినర్ రమాదేవి పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరి



ఖానాపురం: పశువుకు టీకా వేయిస్తున్న శ్రీలక్ష్మి



సంగెం: కుంటపల్లిలో టీకా వేస్తున్న కళావతి

ఖానాపురం : మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో గల రైతులు తమ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని పశువైద్యాధికారి శ్రీలక్ష్మి సూచించారు. ఈ మేరకు మండలంలోని కొత్తూరులో పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించి పశువులు ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూస రమఅశోక్‌యాదవ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

సంగెంలో..

సంగెం : మండలంలోని కుంటపల్లిలో పశువులకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని మండల పశువైద్యాధికారి రాజుతో కలిసి ఎంపీపీ కళావతి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావటి వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

పరామర్శ

సంగెం : మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన రావిపాటి వెంకటేశ్వర్‌రావును బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, వరంగల్ తూర్పు, పరకాల ఇన్‌చార్జ్‌లు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఇటీవల వెంకటేశ్వర్‌రావు తల్లి నాగేంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బీజేపీ నాయకులు నాగేంద్రమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



ఏసీపీకి సన్మానం

నర్సంపేట : నర్సంపేట ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన తిరుమల్‌ను తెలంగాణ స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఏసీపీని శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు.

నర్సంపేట ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన తిరుమల్‌రావు, టౌన్ సీఐ సుంకరి రవికుమార్‌ను నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే తెలంగాణ గిరిజన ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా భద్రునాయక్, డివిజన్ అధ్యక్షుడు అజ్మీరా శంకర్‌నాయక్‌లు ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

సీఐని కలిసిన టీఎన్ఎస్ఎఫ్ బృందం

నర్సంపేట రూరల్ : నర్సంపేట పట్టణ టౌన్ సీఐగా రవికుమార్ ఇటీవల బాధ్యతలు స్వీకరించగా మర్యాదపూకకంగా టీఎన్ఎస్ఎఫ్ బృందం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి పూలబొకే అందించారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ధరావత్ సుభాష్‌నాయక్, ప్రధాన కార్యదర్శి భూక్యా కల్యాణ్, బానోత్ శోభన్, జాటోత్ రాజేష్, బోడ సురేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగులను నివారిద్దాం..



నల్లబెల్లి: నారక్కపేటలో..



ఖానాపురంలో..



వర్ధన్నపేట: విద్యార్థులకు మాత్రలు వేస్తున్న రాజమణి, పక్కన మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ



చెన్నారావుపేట: చిన్నారికి మాత్రలు వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్



దుగ్గొండి: మాత్రలు వేస్తున్న ఎంపీపీ కోమల

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని 27 గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన పిల్లలకు నట్టల నివారణ మందులను గురువారం పంపిణీ చేశారు. భాంజీపేట ప్రభుత్వ పాఠశాలలో నట్టల నివారణ మందును డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్ ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్‌లలో సర్పంచ్‌లు మాత్రలు వేశారు. నర్సంపేట మండలంలోని 21,375 మంది చిన్నారులకు గాను 19,698 మందికి పంపిణీ చేయగా, 1,677 మంది మిగిలి ఉన్నారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట : చిన్నారుల్లో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో గురువారం పంపిణీ చేశారు. అదే విధంగా వర్ధన్నపేట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోత్ అరుణ, కౌన్సిలర్ తోటకూరి రాజమణి, ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

చెన్నారావుపేట : నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని హైస్కూల్, సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో విద్యార్థులకు గురువారం మాత్రలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 19 సంవత్సరాల వయస్సు వరకు నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయించాలన్నారు. 8,714 మందికి 8,278 మందికి వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరోజ, సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, వైద్యసిబ్బంది, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

నట్టల నివారణకు కృషి చేయాలి

నల్లబెల్లి : జాతీయ నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా నల్లబెల్లి, మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్యాధికారులు ఆచార్య, శశికుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సంగెంలో..

సంగెం : చిన్నారుల్లో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అశోక్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనకు మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, సర్పంచ్ గుండేటి బాబు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ప్రధానోపాధ్యాయుడు రవీందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : ఎదిగే చిన్నారుల్లో నులి పురుగులను నివారించుకోవడానికి ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మండల వైద్యాధికారి భూపేష్ సూచించారు. ఈ మేరకు మండల వ్యాప్తంగా గురువారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మాత్రలు పంపిణీ చేశారు. 1–19 సంవత్సరాల లోపు పిల్లలకు మాత్రలు వేయించడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. 7,287 మందికి గాను 6,596 మందికి మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, సూపర్‌వైజర్లు శ్రీలత, రామలింగయ్య, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఏఎన్ఎంలు సునీత, హెచ్ఎం రాజేందర్, ఉపాధ్యాయులు, గ్రామాల్లో సర్పంచ్‌లతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గీసుకొండలో..

గీసుకొండ : మండలంలోని పీహెచ్‌సీ పరిధిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు పీహెచ్‌సీ డాక్టర్ సుష్మ తెలిపారు.

పర్వతగిరిలో..

పర్వతగిరి : నులిపురుగుల నివారణకు తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని గౌతమ్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ గౌతమి అన్నారు. ఈ మేరకు జాతీయ నులి పురుగు నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని గౌతమ్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు.

దుగ్గొండి: చిన్నారులంతా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని ఎంపీపీ కాట్ల కోమల అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు మాత్రలు వేసే కార్యక్రమాన్ని ఆమె గురువారం ప్రారంభించారు.



నర్సంపేట రూరల్: ముగ్దుంపురంలో..



గీసుకొండ: ఎలుకుర్తిలో..



పర్వతగిరి: గౌతమ్ పబ్లిక్ స్కూల్‌లో..

సమావేశాన్ని విజయవంతం చేయాలి

నర్సంపేట : హనుమకొండలో ఈనెల 6వ తేదీన నిర్వహించే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆర్‌పీఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశానికి ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్, తెలంగాణ మాల మహానాడు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు బందెల యాదలక్ష్మి, ఆర్‌పీఐ రాష్ట్ర సీనియర్ నాయకురాలు శ్రీరామోజు రమాదేవిలు హాజరవుతారని తెలిపారు. అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌పీఐని విస్తృతం చేసి రాబోయే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తామని తెలిపారు. ప్రజా హక్కుల సాధన కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 13అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటిస్తూ పార్టీ మేనిఫెస్టో విడుదల చేస్తామని అన్నారు. జిల్లాలోని బహుజన నాయకులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.